RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 213 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 24 జూన్ 2025



## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై

# ఫోకస్

☛జిల్లాల పర్యటనకు మీనాక్షి నటరాజన్ నిర్ణయం☛గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్23:** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి

మిగతావి 2లో

# ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

☛గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ

☛కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్

☛రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్



**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 23:** గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో

మిగతావి 2లో

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో

# కీలక నిర్ణయం

☛చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం

☛కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత

☛కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం

☛రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ

☛బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం

☛కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్23:** చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని

మిగతావి 2లో



# ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

- మాజీ సిఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్23:** ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావులను విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్

మిగతావి 2లో

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




## రైతు భరోసా నిధుల విడుదలతో

# రైతుల్లో ఆనందం

☛ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల☛నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు☛డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి






## పేదల ఇళ్లపై, పోడు భూములపై

# బుల్డోజర్ దాడులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్23:** తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూముల పైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం

మిగతావి 2లో

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

- సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్23:** రైతు భరోసా విజయోత్సవ సభ ను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబో యే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికా రులతో కలిసి మంత్రి పరిశీలించారు.

మిగతావి 2లో

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ

# బిఆర్ఎస్

☛రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి

☛హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు

☛28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక

☛నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి



**అక్షర వేదం/నిజామాబాద్,జూన్23:** బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభి ంచనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు

మిగతావి 2లో

అక్షర వేదం

మంగళవారం 24 జూన్ 2025

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్దాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

అక్షర వేదం/హైదరాబాద్,జూన్23: హైదరాబాద్ మహా నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహ బూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ. 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్లు రుణమాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్ధిదారులు పాల్గొననున్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఌూఖఆఅఐ ఎండి ముషఫ్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో సత్తాచాటిన ఆప్

(మొదటి పేజీ తరువాయి)

బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపుచేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజీవ్రాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసా రిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజీవ్రాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. సోమ వారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించే ఫోన్ నెంబర్స్‌ను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధింత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్స్‌తో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్టు సిట్ ఆధారాలు సేకరించింది.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

- ఎన్నికల నిర్వహణకు 60 రోజుల సమయం కావాలన్న ఇసి




అక్షర వేదం/హైదరాబాద్,జూన్23:ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నీక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



అక్షర వేదం/హైదరాబాద్,జూన్23: రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

## పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

అమానుషం' అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

# ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా వేయడం హర్షణియం

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మల మధు గౌడ్**



**అక్షర వేదం/నల్గొండ, శాలిగౌరారం, జూన్ 23:** ఎకరాలతో సంబంధం లేకుండా భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నిమ్మల మధు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామే ల్ చేస్తున్న అభివృద్ధి సంక్షేపథకాలే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందదం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ఎదుగుదలను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు.

# ఆర్మీ జవాన్ అంతిమ యాత్రలో వడ్డేపల్లి మండల మాజీ వైస్ యంపిపి కొంకల చంద్రశేఖర్ గౌడ్

**- ఆర్మీ అధికారుల లంఛనాలతో నివాళులు**





**అక్షర వేదం/వడ్డేపల్లి/అలంపూర్ జూన్ 23:** అలంపూర్ జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మస్కె రామనాయుడు కు,అశ్రునివాళి.ఆర్మీ అధికారుల లాంఛనాలతో నివాళులు అర్పించి భారత జాతీయ పతాకం కప్పి అశ్రునివాళులు అర్పించారు.గౌరవ వందనం చేసి అంతిమవిడ్కోలు జరిపించారు.వీర జవాన్ మరణం వడ్డేపల్లి మండలం కొంకల గ్రామంలో విషాధ ఛాయలను నింపింది.అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొని ఆర్మీ రామనాయుడు భౌతిక గాయాన్ని మోయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్



**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 23:** నేడు జోగులాంబ గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోన గ్రామానికి మంజూరైన 31 ఇండ్లలో నేడు ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభింపజేశారు.కుమ్మరి పద్మ నర్సింలు,గాండ్ల శోభ సతీష్ ఇండ్ల నిర్మాణానికి గట్టు మాజీ ఎంపీపీ.జె.విజయ్ కుమార్,భూమి పూజ చేయడం జరిగినది.ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు త్వరగా నిర్మించుకొని పనులు పూర్తి చేసుకోవాలని ఎంపీపీ,వారిని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు గౌడ్,జై.వీరశేఖర్ స్వామి,రామచంద్ర గౌడ్ శివప్ప, తిరుమల గౌడ్,జయరామ్ గౌడ్ వడ్డే నాగన్న,వడ్డే శేఖర్ మొండి భాస్కర్,అశోక్ రవి,తూనే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టిఐ జాయింట్ కన్వీనర్ నియామకం

**అక్షర వేదం/మంథని:జూన్23:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్,హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ జాయింట్ కన్వీనర్ నియామకాన్ని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులతో బండ రాజేంద్రప్రసాద్ కుమార్తె మాధురి కి ఈ అవకాశం లభించింది..



# 34 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**● ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం యైటింక్లయిన్ కాలనీ**



**అక్షరవేదం/యైటింక్లయిన్ కాలనీ:** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఒక పండగ వాతావరణం లాగా కొనసాగింది.సింగరేణి సెక్టార్ 3 పాఠశాలలో 1990 91లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 34 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యా బుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయుడు కొండం గోపాల్ రెడ్డి, మంజరిలను ఘనంగా సత్కరించారు. ఆట పాటలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. మరియు ఒక్కొక్క విద్యార్థి ఎంతో ఎత్తుకు ఎదిగిన అందరం సమానమే అన్న రీతిలో కార్యక్రమం ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రఘువీర్ రెడ్డి, హేమంత్, కె.వి. రామ్ చందర్ రమణారెడ్డి, కొండం సత్యనారాయణ రెడ్డి, బి.రాజేందర్, రాజు, కిషోర్, సతీష్, ఫణీంద్ర, అన్నపూర్ణ, నాగమణి, రాజశ్రీ, సుప్రియ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా డేటా ఇంజినీర్ కోర్సు, ప్లేస్‌మెంట్

**● నిరుద్యోగ యువతకు శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ సదావకాశం**



**హైదరాబాద్, జూన్ 23 (అక్షర వేదం):** నిరుద్యోగ యువత కోసం శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును అందిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థ సోమవారం ప్రకటించింది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ కోర్సుకు 2022-25 మధ్య బిఎస్సీ, ఎంఎస్సీ, బీ.టెక్, ఎం.టెక్, లేదా ఎంసీఏ పూర్తిచేసిన పట్టభద్రులు అర్హులని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బేసిక్, అడ్వాన్స్‌డ్ పైథాన్, ఎస్ క్యూఎల్, బీఐ టూల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్‌లో 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. తరగతులు హైదరాబాద్‌లోని సత్యసాయి స్కిల్ సెంటర్‌లో ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని, కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు www.sethu.aiలో నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9052372023 లో సంప్రదించాలన్నారు.

# యాదవుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలి

**● బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్**

**● యాదవుల ఆత్మ గౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ**



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 23:** ఈనెల 30 వ తారీకు రోజున హైద రాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యాదవ సంఘాల జేఏసీ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న యాదవుల ఆ త్మ గౌరవ సభ ను విజయవంతం చేయా లని బీసీ జ న సభ రాష్ట్ర అధ్యక్షుడు రా జారామ్ యాదవ్, జర్నలిస్ట్ పోరం రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ యాద వ్ అన్నారు.సోమవారం యాదవ సం ఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్య క్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన కోరుట్ల పట్టణ కేం ద్రం లో యాదవ సంఘ సమావేశం మ రియు విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా రా జారామ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, జ నాభా ప్రాతి పదికన యాదవులకు నామీ నేటెడ్ పదవులలో యాదవులకు స్థానం క ల్పించాలని,పదివేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికలలో, విద్యా ఉద్యోగ రం గాలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోయాదవ సం ఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మ ల్లేష్ యాదవ్,జిల్లా ముఖ్య నాయ కులు తొట్ల చిన్నయ్య, మ్యాదరవే ని రామాంజనే యులు,తిప్పన వేని రవి, అంకం శంకర్, గుండెల నాగే ష్,ముక్కెర లింబాద్రి,జాల వినోద్, అరికంటి సాగర్, జాల చిన్న మొండయ్యా,ముక్కెర రాజగంగారాం, అ లిశెట్టి భుచ్చి రాములు, అంజయ్య, మ హేష్,గడేలా ప్రకాష్,అసరి అంజయ్య, దానవేణి సంజీవ్, డబుల్ మల్లేష్, అలి శెట్టి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 23:** కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు మరియు పట్టణ అధ్య క్షులు జెట్టి లింగం ఆదేశాల మేరకు సో మవారం పట్టణంలోని ఆరోవ వార్డు లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించారు. ఇంచార్జీ బుర్ర మహేందర్ గౌడ్ ,పొన్నాల ఎ ల్లేష్ ,నక్క లక్ష్మి ,మల్లేష్, ఇందిరమ్మ ఇ ల్లు లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు



# నిరుపేద ముస్లిం యువతి వివాహానికి విహెచ్ఆర్ పౌండేషన్ చేయూత..!

**● రామగుండం నియోజకవర్గంలో పేదవారికి అండగా నిలుస్తున్న వ్యాళ్ల హరీష్ రెడ్డి**



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్23:** రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకుంటూ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అండగా నేనున్నానని నిలుస్తున్నారు... ఈ మేరకు సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధి జిఎం కాలనీలో నిరుపేద ముస్లిం కుటుంబం సయ్యద్ ఖాసిం లారీ డ్రైవర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యంతో ఇంటికే పరిమితమయ్యాడు. సయ్యద్ ఖాసిం కుమార్తె షిఫానా అంజుమ్ వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి ఆదేశాలతో, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికారం ప్రతినిధి ఎండి జాహిద్ పాష ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను హాజరై యువతి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అండగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల కృష్ణస్వామి, పొలాడి శ్రీనివాసరావు, డాక్టర్ కరుణాకర్, బోట్ల పోచం, నడిపెల్లి సాయి, అడ్డగట్ల గోపి, సయ్యద్ అక్బర్, నూతి రాజ్ కుమార్, సజ్జు, ఆరిఫ్, యాకూబ్, కోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శేర్ నర్సారెడ్డి




**అక్షర వేదం/కోరుట్ల జూన్ 23:** తెలంగాణ మున్నూరు కాపు సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జగి త్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెం దిన హైకోర్టు న్యాయవాది శేర్ న ర్సారెడ్డి ఎంపికయ్యారనీ ఈమేర కు నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా క్టర్ కొండ దేవయ్య పటేల్ తెలిపా రు.హైదరాబాద్ లో ఆదివారం సో మాజిగూడలోని ప్రెస్ క్లబ్ లో తెలం గాణ మున్నూరు కాపు సంఘం రా ష్ట్ర ద్వితీయ మహాసభ సమావే శాన్ని నిర్వహించారు.రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి రాష్ట్ర, జిల్లా, మండల ప్రతినిధులు పాల్గొని నూ తన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈమేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శే ర్ నర్సారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా క్టర్ కొండ దేవయ్య తెలిపారు. గ తంలో జగిత్యాల జిల్లా మున్నూరు కాపు యువజన విభాగం జిల్లా అ ధ్యక్షుడిగా శేర్ నర్సారెడ్డి బాధ్యత లను నిర్వహించి మున్నూరు కాపు సంఘం పటిష్టతకు కృషి చేశారు. ఈసందర్భంగా శేర్ నర్సారెడ్డి మా ట్లాడుతూ తన ఎంపికకు సహకరిం చిన తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదినేని రాజేం దర్, ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెం కటేశ్వర్లు, హైదరాబాద్ నగర ము న్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ లకు కృతజ్ఞత లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు ఎ దుర్కొంటున్న సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తూ రాష్ట్ర అధ్యక్షు డు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదినేని రాజేందర్ ల ఆధ్వర్యంలో ము న్నూరు కాపు సంఘ పటిష్టతకు కృ షి చేస్తానని పేర్కొన్నారు.

# క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించిన కమీషనర్

**● ఒక మార్పు అభివృద్ధికి మలుపు 100 రోజుల ప్రణాళికలో భాగంగా ...**



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 23:** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మంచినీటి క్లోరినేషన్ శా తాన్ని పరిశీలించారు.మున్సిపల్ క మిషనర్ టి మోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన,సురక్షి తమైన తాగునీరు అందించే లక్ష్యంతో మున్సిపల్ కమిష నర్ మరియు మంచినీటి సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో మం చినీ టి క్లోరినేషన్ శాతాన్ని క్షుణ్ణంగా ప రిశీలించారు.తాగునీటిలో క్లోరినేషన్ శా తాన్ని సరైన నిష్పత్తిలో ఉన్నా యో లేదో తనిఖీ చేసి, అవసరమైన చోట తగుచ ర్యలు తీసుకోవాలని కమిషనర్ సిబ్బం దికి ఆదేశించారు.ప్రజారోగ్యాన్ని కాపాడ టంలో తాగునీటి శుద్ధి ఎంతో కీలకమని, ఇందుకోసం మున్సిపల్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భం గా ఆయ న స్పష్టం చేశారు.ఈ తని ఖీ కార్యక్రమం ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అం దించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపినారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నకర్,ఎన్విరాన్మెంట్ ఇంజ నీర్ విష్ణు,ముజీబ్,ఇంచార్జ్ పిట్టర్ నర సయ్య, అశోక్, నరేష్ ధర్మేందర్, శంకర్ పాల్గొన్నారు

# పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధుడు

**● పక్షవాతంతో బాధపడుతున్న బోయ.రంగస్వామి**



**అక్షర వేదం/ధరూర్/గద్వాల/జూన్ 23:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం,మండల పరిధిలోని నీలహళ్లి గ్రామానికి చెందిన బోయ రంగస్వామి,అనే వృద్ధుడు గత కొంత కాలంగా పక్షవాయితో బాధ పడుతున్నాడు.అయితే తనకు సంబంధించిన వాళ్ళు ఎవరు తనకు తోడుగా లేకపోవడంతో,భార్యా భర్తలు జీవనం,గడుపుతున్నారు.తనకున్న వ్యాధి కారణంగా ప్రతి నెల ట్యాబ్లెట్లకు ఇతర ఖర్చులకు,ఇబ్బందికరంగా మారిందని బోయ.రంగస్వామి ఆవేదన వ్యక్తం చేశాడు.తన భార్య చేసిన కూలి డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తమకు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

● డ్రగ్స్ ,గంజా, చెడు అలవాట్లకు యు వత దూరంగా ఉండాలి: సిఐ అనిల్

● గాంజా నివారణకు ప్రతి కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ




**అక్షర వేదం/కోరుట్ల జూన్ 23:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం గవర్నమెంట్ కాలేజీలో మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో డ్రగ్స్ , క్రైమ్,ర్యాగింగ్, సైబర్ అబ్యూజ్ అండ్ మిశ్యుజ్ అనే అం శాల పై అవగాహణ కార్యక్రమం నిర్వ హించారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించా లన్నారు.మత్తు పదార్థాలకు మానసికగా బానిస కా వడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అనిఅన్నా రు. అనుకోకుండా ఏదైనా నేరం చేసిన ట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు ప దార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవ ర్తనతో ఉన్నత లక్ష్యాలను సాధించిం ధై ర్యంతో ముందుకు వెళ్లాలని సూచించా రు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగం లో యువత పోటీ తత్వంతో ఉండాలనీ చెడు అలవాట్లు,సోషల్ మీడియాకు దూ రంగా ఉండాలన్నా రు.ముఖ్యంగా సా మాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చా లా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడి యోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తి గత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.ప ట్టుదలతో ఉన్నత స్థాయి అధిరోహించా లని, ఆ క్రమంలో తప్పుదారులు పట్టకుం డా,తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ముచే యకుండా జీవితంలో క ష్టపడి సొంత కా ళ్ళ పై నిలబడాలి అని అభిప్రాయం వ్య క్తం చేశారు. జిల్లా ఎస్పీఆదేశాల మేరకు జూనియర్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ అవ గాహన సదస్సు ని ఎర్పాటు చేయడం జ రిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సిఐ అనిల్ ఎస్సై కిరణ్ కుమార్ లు పాల్గొ న్నారు

# నకిలీ పత్తి విత్తనాల సమస్యపై తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు

● సమావేశంలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 23:** నకిలీ పత్తి విత్తనాలు మరియు రైతు సమస్యల పట్ల,అవగాహన ఉన్న నాయకుడు ఆనాటి శాసన సభ్యుడుగా ఉన్నప్పటి నుంచి నేటి వరకు రైతుల కోసం అహర్నిశలు ఆలోచన చేసే నాయకుడు సంపత్ కుమార్ అని వ్యాఖ్యానించిన రైతు వ్యవసాయ సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డి.ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ.ఒక ఆడ విత్తనం మరియు మరొక మగ విత్తనం రెండు కలిపి సంపర్కం చేసిన తర్వాత వచ్చే ఫలితమే విత్తనం అని ఆ విత్తనాన్ని,జి.ఓ.టి.టెస్టు పేరుతో కంపెనీలు అనధికారిక ల్యాబుల్లో టెస్టులు చేయించి,ఈ విత్తనం టెస్ట్ పాస్ అవలేదు అని చెప్పడంతో రైతు గుండె పోటుతో చనిపోతున్నారు,అని అన్నారు ఒక ల్యాబులో టెస్ట్ చేయిస్తే 85% వచ్చిన విత్తనం క్వాలిటీ మరొక ల్యాబులో చేయిస్తే 95%ఎలా వస్తుంది.రైతులను చేసే మోసం అంతా కూడా కేవలం ల్యాబుల వద్ద జి.ఓ.టి.టెస్టు పేరుతో జరుగుతుంది అని అన్నారు.అంతే కాకుండా రైతు అమాయకుడు అని పంచ భూతాలను నమ్మి విత్తనం నమ్మకం భూమి లో,పెట్టీ కష్టపడటం రైతు పని అని ఆ నమ్మకం కష్టం వృథా కావడంతో రైతు కళ్ళల్లో నీరు కాకుండా రక్తం కారుతుంది అని అన్నారు.గత ప్రభుత్వాలు ఎలా ఉన్నప్పటికీ ఇది ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కనుక రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు అన్నారు. కంపెనీలు ప్రొఫెషన్ గా పిలుచుకునే ఆర్గనైజర్ రైతు వద్ద విత్తనాల ల్యాబ్ టెస్ట్ లు,సమయం వృధా చేసి అప్పులు తెచ్చిన డబ్బులకు అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు,అని ఆవేదన వ్యక్తం చేశారు.కంపెనీలు ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి నేరుగా రైతుల నుంచి సమస్యలు,సూచనలు సేకరించాలని సంపత్ కుమార్ తెలిపారు.నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించే దిశగా కృషి చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపే దిశగా కృషి చేయాలని సంపత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి,సభ్యులు భవానీ రెడ్డి, కె.వి.ఎన్.రెడ్డి,శ్రీ రామ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,రాములు నాయక్,వివిధ పత్తి విత్తన కంపెనీల ప్రతినిధులు గద్వాల జిల్లా వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**అక్షర వేదం/మల్దకల్/గద్వాల జూన్ 23:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండల పరిధిలోని పాల్వాయి గ్రామంలో,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే,డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కొరకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారత రాజ్యాంగ డాక్టర్.బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి గ్రామ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని కోరారు.నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,పి.ఏ.సి.ఎస్.ఛైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్‌లోని కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్‌లో పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమం




**అక్షర వేదం/రాయికల్ జూన్ 23:** రాయికల్ పట్టణంలోని కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్‌లో ఆదివారం పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం మరియు సమాజ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు ప్లే వే పద్ధతిలో విద్యను ఉల్లాసంగా నేర్చుకుంటున్నారని, ఈ బోధన శైలి వారి మానసిక, శారీరక అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని తెలిపారు. ప్లే స్కూల్ ద్వారా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచడం అభినందనీయం అన్నారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా పద్ధతులలో మార్పులు అవసరమని, ఈ దృష్ట్యా రాయికల్ పట్టణంలో తొలిసారిగా ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్లే స్కూల్‌ను ప్రారంభించామని చెప్పారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఒత్తిడిలేని విద్య ద్వారా సర్వాంగీణ అభివృద్ధి కలిగించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే పిల్లలకు సమగ్ర అభివృద్ధి కలిగే విద్యను అందించాలన్న దిశగా తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. మూసపద్ధతుల బదులు ప్లే బేస్డ్ మెతడ్స్‌కు ప్రాధాన్యత ఇచ్చి, భవిష్యత్తు పౌరులను తీర్చిదిద్దడమే సమాజం ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతాంగం తరపున ధన్యవాదములు

● మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కి అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు

● యూత్ కాంగ్రెస్ అయిజ మండల అధ్యక్షుడు బి.మహేష్ నాయుడు



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రైతాంగం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.బి.మహేష్ నాయుడు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,అలంపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి రైతు సమస్యలను,ప్రజా సమస్యలను ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకువెళ్తూ నియోజకవర్గ అభివృద్ధికై కృషి చేస్తున్న,అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఏఐసీసీ,కార్యదర్శి ఎస్.ఏ.సంపత్ కుమార్ కి,నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు యువజన కాంగ్రెస్ అయిజ మండల అధ్యక్షుడు,బి.మహేష్ నాయుడు తెలిపారు.గత వారం రోజులుగా రైతుల ఖాతాలో కి,జమ అవుతున్న రైతు భరోసా నగదు పట్ల రైతంగం పూర్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.రైతాంగానికి వ్యవసాయ ప్రారంభ సమయంలో రైతు భరోసా నగదు రావడం పట్ల,సరైన సమయంలో రైతు భరోసా వచ్చింది అని తెలంగాణ రైతాంగం అంతా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.రైతుకు విత్తనాలకు మరియు దుక్కులకు రైతు భరోసా ఉపయోగ పడుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు,అని అన్నారు.గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్న భిన్నం చేసింది,అని బి.మహేష్ నాయుడు మండిపడ్డారు.మిగులు బడ్జెట్ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ చేతిలో పెడితే అవినీతి తెలంగాణ గా,అప్పుల తెలంగాణ గా,మార్చి,స్కాములతో ఫోన్ టాపింగులతో విధ్వంసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ అని వాపోయారు. అక్కడ అక్కడ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై,బురద చల్లే బి.ఆర్.ఎస్ నాయకులను ప్రజలు ఎవరు పట్టించుకోవటం లేదు.గడిచిన సంవత్సరం న్నరా కాలంలోనే రైతులకు దేశంలో ఎక్కడ ఏ,ప్రభుత్వం రైతుల కొరకు నేటి వరకు కూడా చేయనంత ఖర్చు ఇంత తక్కువ సమయంలో 1,05,254 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కొరకు కేటాయించిన పార్టీ ఏదైనా ఉంది,అంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే,అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూనే రైతంగానికి ఎక్కడ లోటు జరగకుండా రైతు సంక్షేమం గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 9.వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతంగానికి అందచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని భవిష్యత్తులో కూడా రైతాంగం పట్ల పూర్తి నిబద్ధతతో పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని,బి.ఆర్. ఎస్.నాయకులు గమనించగలరు,అని అన్నారు.కేవలం మీ ఉనికిని కాపాడు కోవడానికి దొంగ ధర్నాలు,దీక్షలు నిరసనలు,చేయడం వల్ల ప్రజలకు ఉపయోగమేమి లేదు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు తగిన గుణ పాఠం చెబుతారు,కావున ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించగలరని అని కోరారు.

# జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రం 3వ వార్షికోత్సవ వేడుకలు: హాజరైన జిల్లా ఎస్పీ




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 23:** భరోసా కేంద్రం యొక్క 3,వ వార్షికోత్సవంను సోమవారం జిల్లా ఎస్పీ.టీ.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బరోసా సిబ్బంది బాధిత మహిళలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.3 సంవత్సరాలుగా లైంగిక వేధింపులకు గురైన మహిళలకు ఒకే గొడుగు క్రింద వైద్య,న్యాయ,కౌన్సిలింగ్,సైకలాజికల్ సపోర్ట్ అందిస్తూ బరోసా కేంద్రం అండగా నిలవడం అభినందనీయం,అని అన్నారు అందులో భాగంగా భరోసా,డబ్ల్యూ.ఎస్. ఐ.స్వాతి భరోసా కేంద్రంలో ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలు,బాధితులకు అందిస్తున్న,కౌన్సెలింగ్,వైద్య,విద్య, న్యాయ సహాయాలతో పాటు కొంత మంది బాధితులకు అందిస్తున్న తక్షణ ఆర్థిక సహాయం వివరాలు జిల్లా ఎస్పీ కి వివరించారు.భరోసా కేంద్రానికి వచ్చిన బాధితుల్లో కొంత మంది పదవ తరగతి విద్యార్థులను ప్రశంసిస్తూ బహు మతులను ఇవ్వటం జరిగింది.లైంగిక వేధింపులకు గురైన బాధితులకు స్టేట్మెంట్ రికార్డు పకడ్బందీగా నిర్వహించడంతో పాటు మెరుగైన వైద్య,న్యాయ,కౌన్సిలింగ్ సేవలు అందించాలని అన్నారు.అలాగే బాధిత మహిళలు ఎలాంటి చులకన బావానికి గురి కాకుండా కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు భవిష్యత్ లో వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడేలా బరోసా కల్పించాలని బరోసా సిబ్బంది కి సూచనలు,సలహాలు,ఇవ్వాలనీ భరోసా కేంద్రానికి వచ్చిన బాధితులకు ఎల్లవేళల అండగా నిలబడుతూ,24 గంటలు భరోసా అందు బాటులో ఉంటూ, నిబద్ధతతో సేవలు అందించాలని అన్నారు.ఇప్పటి వరకు బరోసా సిబ్బంది అందిస్తున్న సేవల తీరుని ప్రశంసిస్తూ భరోసా సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ మొగిలయ్య,భరోసా కో,ఆర్డినేటర్ శివాని,స్రవంతి,శ్వేత,శిరీష,కవిత, కీర్తి పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణికి 68 ఫిర్యాదులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి జూన్ 23:** జోగులాంబ గద్వాల ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని,జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో, సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో,పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ నర్సింగ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం

● డ్రైవర్ అజాగ్రత్త వల్ల విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన దృశ్యం ● ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 23:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సత్య సాయి విద్యా మందిర్ దగ్గర బొలెరో వాహనం డ్రైవర్ అజాగ్రత్త వల్ల విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడం జరిగింది. బొలెరో ఢీ,కొట్టడంతో విద్యుత్ స్తంభం పక్కకు వరగడం జరిగింది. ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.అలాగే విద్యుత్ అధికారులు స్పందించి పక్కకు ఒరిగిన స్తంభాన్ని సరిచేయగలరని పట్టణ ప్రజలు కోరుతున్నారు

# జీవిత బీమా ఏజెంట్ల సంఘం అధ్యక్షుడిగా సదయ్య ఎన్నిక.!

- జాతీయ జీవిత బీమా రామ గుండం బ్రాంచి ఏజెంట్లు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్23:** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమైక్య సర్వసభ్య సమావేశం, ఎన్నికలు అధ్యక్షులు గుడికందుల రవి ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ ఎన్నికలలో రామగుండం ఏజెంట్ల సంఘం అధ్యక్షులుగా జనగామ సదయ్య, ప్రధాన కార్యదర్శిగా కటకం సతీష్, కోశాధికారిగా అంబాల బాబు గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ బోయిన్ పల్లి ప్రభాకర్ రావు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు గట్టు రాజయ్య, ప్రధాన కార్యదర్శి పెంచాల రంగారావు, ఆర్థిక కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, ఎన్నికల కమిటీ సభ్యులు వి తిరుపతిరెడ్డి, ఎస్ రమేష్, కే.సత్యనారాయణ, ఈ కనకయ్య, వేముల శంకర్, అచ్చే వేణు, భాస్కర కుమారస్వామి, ఆకుల సురేష్, చింతల శ్రీనివాస్, గొర్రె అనిల్ తో పాటు 500మంది ఏజెంట్లు పాల్గొన్నారు.



# సింగరేణిలో లాభాలకై తప్పని ఎదురుచూపులు: సిఐటీయు

**● ఆర్థిక సంవత్సరం గడిచి 3నెలలు అవుతున్న తేల్చని లాభాలు తేల్చలేదు మెండె శ్రీనివాస్ ఆర్జీవన్ కార్యదర్శి**

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్23:** సింగరేణి తీవ్ర నష్టాల నుండి లాభాల్లోకి సంస్థను తీసుకొచ్చిన చరిత్ర కార్మికులది అలాంటి కార్మికులు తమ రక్తాన్ని ధారపోసి శ్రమిస్తూ సంస్థను లాభాల్లోకి తీసుకు వస్తున్న సంస్థకు వచ్చిన లాభాలను చెప్పడానికి ఆర్థిక సంవత్సరం గడిచి మూడు నెలలు అవుతున్నా ఇంకెప్పుడూ చెప్తారని కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారని ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మెండే శ్రీనివాస్ అన్నారు. శనివారం గోదావరిఖనిలో ఆయన మాట్లాడుతూ.. ఎంతో టెక్నాలజీ మెరుగవుతున్న ఈ దశలో కూడా ఇంత ఆలస్యం కావడం ఏమిటని, గత సంవత్సరం కన్నా ఉత్పత్తి అతి తక్కువ అయిన లాభాలు మాత్రం భారీగానే వచ్చినట్లు తెలుస్తుందన్నారు. **'కార్మికులు తగ్గిన పెరుగుతున్న లాభాలు'**ప్రతి సంవత్సరం సంస్థలో కార్మికులు పెద్ద మొత్తంలో తగ్గుతున్న సంస్థకు మాత్రం లాభాలు పెరుగుతూనే ఉన్నాయి. పైగా సంస్థ బొగ్గు రంగమే కాకుండా పవర్ ప్లాంట్ సోలార్ ఉత్పత్తి అంటూ వివిధ రంగాల వైపు అడుగుపెట్టడంతో సంస్థ లాభాల వైపు పురోగమిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయినప్పటికీ సంస్థ మాత్రం తన లాభాలను ప్రతి సంవత్సరం ఆలస్యం చేస్తూ కార్మికులు కార్మిక సంఘాలు డిమాండ్ చేసేంతవరకు ప్రకటించకపోవడం సంస్థ యొక్క లోపాన్ని చూపిస్తున్నట్లు అవుతుంది. **'జూలైలో లాభాల వాటా ఇస్తేనే కార్మికులకు మేలు'** ఇప్పుడున్న కార్మికుల్లో దాదాపు చాలా మంది పనిచేస్తున్నారు వారి పిల్లల చదువులకే పుస్తకాలు బడి ఫీజులు తదితర ఖర్చులు పెద్ద మొత్తం భారంతో కూడుకున్నది. ఇప్పటికే పలువురు కార్మికులు ప్రైవేటు సంస్థల్లో అప్పులు తీసుకుంటూ మోసపోతున్న సంగతి తెలిసిందే ఈ నెలలో తమ పిల్లల చదువుల కొరకు అప్పుల స్థాయి రేటు మరింతగా పెరిగిపోయే అవకాశం ఎంతైనా ఉన్నది. విద్యాసంస్థలు మొదలైన నెలలో ఇస్తేనే కార్మికులకు తమ కష్టానికి వచ్చిన ఫలితాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉన్నందున యాజమాన్యం వెంటనే లాభాలు ప్రకటించి వాటా చెల్లించాలని కార్మిక సంఘాలు ఇప్పటికే డిమాండ్ చేస్తున్నాయి.




**'ప్రభుత్వాలు యూనియన్ మారిన తప్పని వాట ఆలస్యం'** ఏ ప్రభుత్వం వచ్చినా మా ప్రభుత్వం రావడం వల్లనే సంస్థకు లాభాలు పెరిగాయని గొప్పలు చెప్పడం దానికి తగ్గట్లే మా యూనియన్ ఒత్తిడి చేసిందంటూ గొప్పలు చెప్పుకోవడం మాత్రమే సరిపోతుందని కార్మికులకు అవసరమైన సమయంలో లాభాలు ఇప్పించి ఒక దీర్ఘకాలిక ఒప్పందం చేయడంలో ఇప్పటివరకు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు కానీ గెలిచిన యూనియన్లు కానీ చేయలేకపోయాయన్నారు. ప్రతిపక్షంలో ఉండగా వాటాకై ఒక విధంగా డిమాండ్ చేయడం గెలిచాక ఒక తీరు మాట్లాడడం సంస్థలో ఆనవాయితీగా వస్తుంది. **'35 శాతం వాటా లభించేనా..?'** గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఏఐటీయూసీ ప్రతిపక్షంలో ఉండగా 30శాతం వాటా కావాలని డిమాండ్ చేసింది. తీరా గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత ఇప్పుడు 35శాతం వాటా ఇప్పించడంలో విఫలమైనట్లే చెప్పుకోవచ్చు. పైగా గత సంవత్సరం లాభాల వాటా విషయంలో పన్నులు పోగా ప్రకటించిన లాభాలపై కాకుండా సంస్థ అవసరాల కోసం సగం నిధులను పక్కన పెట్టిన విషయంపై తీవ్ర గందరగోళమే ఏర్పడింది. ఇప్పటికైనా సంస్థ కట్టే వచ్చిన పన్నులు పోగా వచ్చిన ఆదాయంపై చెల్లిస్తారా లేదా మళ్లీ అభివృద్ధి పేరిట సగం నిధులు పక్కకు పెట్టామని కార్మికులకు సగం పైనే చెల్లిస్తారా అని కార్మికుల్లో అనుమానాలు ఇప్పటికే మొదలయ్యాయి. తాజాగా 5వేల కోట్ల పైననే లాభాలు వచ్చాయని సంస్థ చైర్మన్ చెప్పడంతో సంస్థకు వచ్చిన లాభాలపై యాజమాన్యం కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తుంది. గతంలో యాజమాన్యం ఎంత లాభాలు వచ్చాయి పన్నులు ఎంత మేర చెల్లించాము, టర్నోవర్ ఎంత, సంస్థకు ఉన్న నికర ఆస్తులు విలువ కరపత్రం రూపంలో కార్మికులకు తెలియజేసే ఆనవాయితీని మళ్లీ కొనసాగించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు. 'ప్రతి సంవత్సరం జులై నెలలో లాభాలవాట చెల్లించేలా దీర్ఘకాలిక ఒప్పందం చేయాలని, కార్మికుల పిల్లలకై పాఠశాలలు ఖర్చులను పరిగణలోకి తీసుకొని, గత నాలుగైదు సం.రాలలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సంస్థకు వచ్చిన పన్నులు పోగా వచ్చిన లాభాలపై వాటా డిమాండ్ చేసినట్లు ఎఐటియుసి, ఐఎన్టియుసి యాజమాన్యంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 35శాతం వాటా ఇప్పించాలని దీనిపై స్ట్రక్చర్ సమావేశంలో జూలై నెలలో లాభాల వాటా చెల్లించేలా దీర్ఘకాలిక ఒప్పందం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ గా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ అవుట్‌డోర్ మీడియాకు మద్దతు ఇవ్వండి

**● ఎమ్మెల్సీ మల్లన్నతో కీలక అంశాలను చర్చించిన టోమో ప్రతినిధులు**

**హైదరాబాద్, జూన్ 23 (అక్షర వేదం) :** తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(టోమో) ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లను, తెలంగాణ రాష్ట్రంలో ఓఓహెచ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సహాయం చేయాలని కోరుతూ సోమవారం టోమో జనరల్ సెక్రటరీ కె.రమేష్, జాయింట్ సెక్రటరీ ఎస్.మధు, ట్రెజరర్ డి.విష్ణు వర్ధన్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కె.మహేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు టి.రాజు, మెంబర్ సనత్, ఇతర సభ్యులు ఎమ్మెల్సీ మల్లన్నను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రభుత్వం, ప్రభుత్వ పథకానికి మద్దతు ఇస్తూ, సామాన్యుల చెంతకు అవి చేరుకోవడానికి టోమో సంవత్సరంలో 365 రోజులు 24/7 కనీస ఖర్చుతో మద్దతు అందిస్తుందన్నారు. టోమో అసోసియేషన్ సభ్యులను కలవడం, వారితో అభిప్రాయాలను పంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో బహిరంగ మీడియా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై టోమోతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నానని ఎంఎల్సీ మల్లన్న అన్నారు. టోమో జనరల్ సెక్రటరీ రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక కొవిడ్ 19 లాక్‌డౌన్ ప్రారంభంలో మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి మాత్రమే బాగా తెలిసిన కారణాల వల్ల, 2, 3 ప్రకటనల ఏజెన్సీలకు ఆయాచితంగా అనుకూలంగా ఉండటానికి



జిహెచ్‌ఎంసి పరిమితుల్లో మాత్రమే వర్తించే జీవో ఎంఎస్ నెం.68ని 23-04-2020 తేదీన విడుదల చేసిందన్నారు. ఈ జీవో ఇప్పటికే ఉన్న యూనిపోల్స్, హోర్డింగ్‌ల కోసం 15 అడుగుల గరిష్ట ఎత్తు నిబంధన విధించటంతో పాటుగా అనేక కొత్త, అమలు చేయలేని పరిమితులను గతంలో అనుమతించబడిన 80 అడుగుల ఎత్తుతో పాటు అనేక ఇతర అమలు చేయలేని పరిమితులను హోర్డింగ్స్ కు విధించారన్నారు. జీవో నిబంధనలు, షరతులను అమలులోకి వచ్చిన తర్వాత, జిహెచ్‌ఎంసి పరిమితులలోని అన్ని హోర్డింగ్‌లు, యూనిపోల్స్ అక్కడ తొలగించబడ్డాయన్నారు. దీని ద్వారా 50,000 పైగా కుటుంబాల జీవనోపాధి, ఉద్యోగాలను(ప్రత్యక్షంగా, పరోక్షంగా) లాక్కోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా వందలాది ఏజెన్సీలకు ఆర్థిక నష్టాలు కలిగించిందన్నారు. దీనితో అవి దివాలా తీయడం జరిగిందని, అంతే కాకుండా జిహెచ్‌ఎంసికి ప్రకటనల రుసుములో కోట్లాది రూపాయల నష్టాన్ని కూడా కలిగించిం దన్నారు. బహిరంగ ప్రకటనల ఏజెన్సీలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌లో భాగం. 'తెలుగు మహా సభలు' ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తనను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు ఏర్పాటు చేసిన హోర్డింగ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారని గుర్తు చేశారు. హైటెక్స్‌లో జరిగిన మరో అంతర్జాతీయ కార్యక్రమం జీఈఎస్ 2017కు ముఖ్య అతిథి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడి గౌరవ సలహాదారు ఇవాంకా ట్రంప్ ను స్వాగతిస్తూ హోర్డింగ్ ఏజెన్సీలు నగరం అంతటా స్వాగత హోర్డింగ్‌లను ప్రదర్శించా యని తెలిపారు. దీనిని తెలంగాణ ప్రభుత్వం, గ్లోబల్ మీడియా కూడా ప్రశంసించిందని అన్నారు. తమను వ్యాపారం చేయడానికి అనుమతించాలని కోరారు. నిర్మాణం, ప్రజల భద్రతకు తాము ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందించి తమను వ్యాపారం చేయడానికి అనుమతిస్తే ప్రభుత్వానికి 200-225 కోట్లకు పైగా ఆదాయం వస్తుందన్నారు. జిహెచ్‌ఎంసి, ఎంఏ, యుడి శాఖల పరిధిలోని జోనల్ కమిషనర్ స్థాయిలో అనుమతులు ఉండాలని అభ్యర్థించారు.



## ఏసిపితో కలిసి మొక్కలు నాటిన విద్యార్థులు

**- డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి: గోదావరిఖని ఏసిపి ఎం రమేష్**

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్23:** విద్యార్థులు చెడు వ్యసనాల భారిన పడకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెక్రెడ్ హార్ట్ స్కూల్లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన, పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఏసీపీ హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. ఎసిపి, సీఐ, ఎస్సైలు విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎస్సై రమేష్, భూమేష్, పోలీస్ సిబ్బంది, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టీచర్ రమేష్ కుటుంబానికి ట్రస్మా 40 వేల సహాయం..!

**- మానవత్వం చాటిన ప్రభుత్వామోదిత పాఠశాలల సంఘం**

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్23:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక ప్రైవేటు పాఠశాలలలో హిందీ టీచర్ గా పని చేసిన రమేష్, ప్రస్తుతం ఉషోదయ, సిదార్థ హై స్కూల్స్ లో పని చేస్తు గుండె పోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను ట్రస్మా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు సమ్మా రావు ఆధ్వర్యంలో సోమవారం కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 40వేల రూపాయలు అందజేశారు. ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ అరుకాల రామశ్చంద్రారెడ్డి, నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, యం.విజయానందు, పరుపాటి అంజారెడ్డి, చందుపట్ల తిరుపతి రెడ్డి, యస్. వెంకటేశ్వర రావు, ఊర సమ్మి రెడ్డి భోగా నాగరాజు పాల్గొని సంతాపం ప్రకటించారు.



# గట్టు కస్తూర్బా ప్రిన్సిపల్ మేడమా మజాకానా ఆమెపై ఎవరైనా కంప్లైంట్ చేస్తే జిల్లా అధికారులు మౌనంగా ఉండాలి లేదని స్పందిస్తే వాళ్ల కర్మ పండినట్టే ...

**● సాయంత్రం నాటికి ట్రాన్స్ఫర్ చేయించగలిగే సత్తా ఆమెది అంటున్నట్టు సమాచారం**

**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 23:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు కస్తూర్బా ప్రిన్సిపల్ వెనుక ఒక బలమైన రాజకీయ నాయకుడు ఉన్నట్టు సమాచారం.ఒక చెట్టు కింద కూర్చున్న వ్యక్తికి నీడలా కాపాడుతున్నది,గట్టు వైస్ ఎంపీపీ నా జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం కస్తూర్బా పాఠశాల అంటే ఎవరు ఏం చేసినా ప్రశ్నించరు.పాఠశాల లోపల,ఏం పరిశుభ్రత లేకపోయినా అక్కడ ఎవ్వరు ప్రశ్నించరు.అక్కడ పిల్లలకు భోజనం సరిగ్గా పెడుతున్నారా లేదా అనేది కూడా తెలియనివ్వకుండా కంట్రోల్ చేసుకుంటుంది. పాఠశాల లో ప్రిన్సిపల్ ఆ పని ఈ పని చేయించాను అంటూ బిల్లులు డ్రా,చేయడం జరుగుతుంది.జిల్లా అధికారులను అడగకుండా సొంతంగా ఎన్నో డబ్బులు కాజేసినట్టు సమాచారం అక్కడ సీట్లను కూడా ఐదు నుంచి పదివేల రూపాయలకు అమ్ము కుంటున్నారు.ప్రభుత్వ పరంగా ఆఫీసియల్స్ మీటింగ్స్,పెట్టి అందులో వైస్.ఎంపీపీ ని,ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నది.ఈమె జిల్లా పై అధికారులు ఆమెని ప్రశ్నిస్తే మాత్రం ఎక్కడి నుంచి వచ్చావో అక్కడికే ట్రాన్స్ఫర్ అన్నట్టుగా



వ్యవహరిస్తుంది. దీనంతటికీ ఆమె వెనక బలమైన రాజకీయ నాయకుడు ఉన్నట్టు సమాచారం ఎవరో తెలుసా,గట్టు మాజీ,ఎంపీపీ,విజయ్ కుమార్ అసలు ఈమెకు విజయ్ కుమార్ కు సంబంధం ఏమిటి,ప్రతిసారి విజయ్ ఈమెను ఎందుకు వెనకేసుకొస్తున్నాడు ఇలాంటి రక రకాల ఆలోచనలు గట్టు మండల ప్రజలకే కాదు,నేడు జిల్లా ప్రజలకు జిల్లా అధికారులకు కూడా ఒక ప్రశ్నగా అందరిలో తప్పిస్తుంది.ఆ కస్తూర్బా స్కూల్లో ఎవరికైనా సీట్లు కావాలి అంటే అది కేవలం వైస్.ఎంపీపీ విజయ్ కుమార్ చెప్తేనే మాత్రం అందులో సీట్లు దొరుకుతాయి.లేకపోతే బ్రహ్మ దేవుడి దిగి వచ్చిన అందులో సీట్లు దొరకవు అన్నట్టుగా వ్యవహరిస్తుంది.గట్టు కస్తూర్బా స్కూల్లో ఆమెనే ప్రిన్సిపల్ మేడం ఆమెనే కలెక్టర్,ఏ అధికారి కూడా ఆమెను ప్రశ్నించకూడదు,ప్రశ్నిస్తే మాత్రం సాయంత్రంనికి ప్రశ్నించిన అధికారినీ ట్రాన్స్ఫర్,చేయించగలిగే సత్తా ఆమెకు ఉంది.ఎందుకంటే అక్కడ ఉన్నది వైస్.ఎంపీపీ విజయ్ కుమార్,విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా విజయ్ కుమార్ గద్వాల్ ఎమ్మెల్యే,దృష్టికి తీసుకెళ్తున్నాడు గద్వాల్ ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నారు.ఆమె గురించి ఎన్ని కంప్లైంట్ వచ్చిన పట్టించుకోవద్దండి అన్నట్టుగా జిల్లా అధికారులకు చెప్పినట్టు సమాచారం అసలేంటి ఎందుకు ఆమెను కాపాడవలసి వస్తుంది.ఆమెపై జిల్లా అధికారులు ఎవరైనా స్పందిస్తే మాత్రం గట్టు వైస్ ఎంపీపీ విజయ్ కుమార్ దృష్టిలో పడుతుంది అది కాస్త ఎమ్మెల్యే మాట రూపంలో మారిపోతుంది పాపం ఎమ్మెల్యే కి ఏం తెలుస్తుంది విజయ్ నువ్వు ఎలా చెప్తే అలా అన్నట్టుగా ఎమ్మెల్యే కూడా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. అసలు ప్రిన్సిపల్ మేడాన్ని ఎందుకు కాపాడుతున్నాడు అక్రమాలన్నిటిని వెలుగులోకి తీసే విధంగా కొంత మంది ఆమెపై కంప్లైంట్ చేస్తే కంప్లైంట్ చేసిన పేపర్ మాత్రమే పై అధికారికి వెళ్లాలి పొరపాటున అధికారి తిరిగి గట్టు కస్తూర్బా ప్రిన్సిపాల్ మేడం కి,వార్నింగ్ ఇచ్చిన లేక నోటీస్ ఇచ్చిన ఆ జిల్లా పై అధికారి రెండవ రోజే ట్రాన్స్ఫర్ చేయించగలిగే సత్తా ఆమెది కాబట్టి జిల్లా కలెక్టర్,స్పందించి ఆమెపై వెంటనే చర్యలు తీసుకొని అక్కడ డబ్బులు అధిక మొత్తంలో డ్రా,చేస్తుంది.అది కూడా తమ దృష్టిలో తీసుకొని ఎంక్వయిరీ చేయించి ఆమెని ఆ ప్లేస్ నుంచి వేరే ప్లేస్ కు ట్రాన్స్ఫర్ చేయించగలరని జిల్లా కలెక్టర్ కి మరియు అడిషనల్ కలెక్టర్ కి జిల్లా ఇన్చార్జి మంత్రి కి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మధ్య దళారుల దోపిడీని అరికట్టాలి

- రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలి
- రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ సభ్యులను కలిసిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 23:** జోగులాంబ గద్వాల జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులను అనేక రకాలుగా మోసానికి గురిచేస్తున్న,మధ్య దళారుల దోపిడిని అరికట్టి రైతుకు న్యాయం చేయాలని,నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో,జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్,హైదరాబాదు లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు సభ్యులు కెవి. నరసింహారెడ్డి,భవాని రెడ్డి,రాంరెడ్డి గోపాల్ రెడ్డి మరియు వీరితో పాటు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన పత్తిని సాగుచేస్తున్న రైతులను కంపెనీలు,మరియు ఆర్గనైజర్లు,అనేక రకాలుగా మోసానికి గురి చేసి రైతులను నిండా ముంచుతున్నారని,దీనితో పాటు రైతులు భూములను కోల్పోయారని,రైతులకు న్యాయం జరగడం కోసం రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలని కోరారు.రైతులు పండించిన పంటను,జీ.ఓ.టీ ఫలితాల తో,సంబంధం లేకుండా, పాస్ మరియు ఫెయిల్ తో సంబంధం లేకుండా,ఫెయిల్ అయిన రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని,అలాగే మూడు నెలల లోపే పేమెంట్ పూర్తి చేయాలని, మధ్య వర్తులతో ఎలాంటి సంబంధం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.మధ్య దళారుల దోపిడీ లేకుండా రైతుకు న్యాయం జరిగే విధంగా పారదర్శకత ఉండేటట్లు రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భరోసా కల్పించాలని కోరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,నాయకులు చిన్న రాముడు, భూపతి నాయుడు పాల్గొన్నారు.

# రైతు బీమా చెక్కును అందజేసిన గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్



**అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 23:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం,అంతంపల్లి గ్రామానికి చెందిన.మల్దకల్ గత నెలలో అనారోగ్యంతో మరణించడం జరిగింది నేడు గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,గట్టు మండలం చాగదోన గ్రామంలో,విజయ్ కుమార్ స్వగృహం నందు అంతంపల్లి గ్రామానికి చెందిన నర్సమ్మ భర్త బిసయగాళ్ల మల్దకల్ కి,రైతు బీమా కింద,500000 రూపాయల చెక్కును ఎంపీపీ.జె.విజయ్ కుమార్ చేతులమీద లబ్దిదారులకు అందించడం జరిగింది ఎంపీపీ మాట్లాడుతూ రైతు బీమా కింద ఆర్థిక సాయం డబ్బులను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు నరసమ్మ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మరియు గద్వాల ఏం.ఎల్.ఏ.బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.అంతంపల్లి నాయకులు రామిరెడ్డి, వేమారెడ్డి,పుల్లన్న నరసింహులు,చాగదోన తిరుమల గౌడ్ శివప్ప,భాస్కర్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలిదాన్ దివస్

- డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా
- భారతీయ జనతా పార్టీ వడ్డేపల్లి మండల అధ్యక్షులు బోయ.నాగరాజు ఆధ్వర్యంలో...



**అక్షర వేదం/వడ్డేపల్లి అలంపూర్ జూన్ 23:** మహోన్నత దేశ భక్తుడు,దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన ఆ మహనీయుడికి శతకోటి వందనాలతో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా,73 వ వర్ధంతికి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల,పి హెచ్.సి.లో సామూహికంగా మొక్కలను నాటారు.దేశంలో ప్రతి సంవత్సరం అనేక వర్ధంతులు జరుపుకుంటారు.అయితే,ఆ పవిత్ర ఆత్మలు చాలా అదృష్ట వంతులు, వారి మద్దతు దారులు లేదా ఆదర్శాలు తమ ప్రయత్నాల ద్వారా తమ త్యాగాన్ని అర్థవంతం చేసి చరిత్ర సృష్టిస్తారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అటువంటి అత్యున్నత పవిత్ర ఆత్మలలో ఒకరు అతను జూన్ 23, 1953న దేశంలో 'రెండు జెండాలు,రెండు చట్టాలు మరియు రెండు తలలు,దో,నిషాన్ దో,విధాన్ మరియు దో,ప్రధాన్,డిక్రీని తిరస్కరించి ఐక్య భారత్ కోసం తన ప్రాణాలను త్యాగం చేశాడు.పార్లమెంటు సభ్యుడిగా మరియు భారతీయ జన సంఘ్ అధ్యక్షుడిగా డాక్టర్ ముఖర్జీ పార్లమెంటులో అప్పటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూతో నేను రాజ్యాంగాన్ని కాపాడుతాను లేదా లేకపోతే చనిపోతాను అని అన్నారు.ఆయన అనుమతి లేకుండా జమ్మూ కాశ్మీర్కు వెళ్లారు.షేక్ అబ్దుల్లా ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసింది.అరెస్టు చేసిన కొన్ని రోజులకే ఆయన మరణించినట్లు ప్రకటించారు.వాస్త వానికి,దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మొదటి భారతీయుడు ఆయన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ,మద్దిలేటి మండల ప్రధాన కార్యదర్శి హెచ్ ప్రకాష్,భీముడు,కృష్ణ,యాకోబ్ బూత్ కార్యదర్శి శ్రీను,ఆనంద్ బాబు,మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం చేసిన ముగ్గురిపై కేసు నమోదు

**అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 23:** మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని నేతకానిపల్లిలో మద్యం మత్తులో ఓ యువకుడిపై హత్యాయత్నం చేసిన సంఘటనలో ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఆకుల మహేందర్ తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం నేతకానిపల్లికి చెందిన గుంపుల భానుప్రసాద్ పై కొండ అరవింద్ అనే యువకుడు ఆదివారం బీరు సీసాతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. యువకులు జాడి సుభాష్, కొండ విష్ణు దీనికి సహకరించారని, నలుగురు కలిసీ ఒకచోట కూర్చొని మద్యం తాగుతుండగా గతంలో సుభాష్ బాను ప్రసాద్ మధ్య జరిగిన గొడవ ప్రస్తావనకు రాగా మాట మాట పెరిగి అక్కడే ఉన్న బీరు సీసాను పగలగొట్టి కొండ అరవింద్ భాను ప్రసాద్ పొట్టలో దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అతను చేతులు అడ్డుపెట్టడంతో చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయని, బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# ఘనంగా బలిదాన్ దివస్

- డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 23:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మహోన్నత దేశ భక్తుడు,దేశం కోసం,ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన ఆ మహనీయుడికి శతకోటి వందనాలు తెలిపారు.వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా,73 వ వర్ధంతికి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల పి హెచ్.సి.లో సామూహికంగా మొక్కలను నాటడం జరిగింది.దేశంలో ప్రతి సంవత్సరం అనేక వర్ధంతులు జరుపుకుంటారు.అయితే,ఆ పవిత్ర ఆత్మలు,చాలా అదృష్ట వంతులు,వారి మద్దతు దారులు లేదా ఆదర్శాలు తమ ప్రయత్నాల ద్వారా తమ త్యాగాన్ని అర్థవంతం చేసి చరిత్ర సృష్టిస్తారు. డాక్టర్.శ్యామా ప్రసాద్ ముఖర్జీ అటు వంటి అత్యున్నత పవిత్ర ఆత్మలలో ఒకరు అని అన్నారు.అతను జూన్ 23,1953 న దేశంలో రెండు జెండాలు రెండు చట్టాలు,మరియు రెండు తలలు దో,నిషాన్, దో,విధాన్ మరియు దో,ప్రధాన్ డిక్రీని తిరస్కరించి ఐక్య భారత్ కోసం తన ప్రాణాలను త్యాగం చేశాడు. పార్లమెంటు సభ్యుడిగా మరియు భారతీయ జన సంఘ్ అధ్యక్షుడి గా డాక్టర్.ముఖర్జీ పార్ల మెంటులో అప్పటి ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూతో నేను రాజ్యాంగాన్ని కాపాడుతాను లేదా లేకపోతే చనిపోతాను అని అన్నారు ఆయన అనుమతి లేకుండా జమ్మూ కాశ్మీర్కు వెళ్లారు.షేక్ అబ్దుల్లా ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసింది.అరెస్టు చేసిన కొన్ని రోజులకే ఆయన మరణించినట్లు ప్రకటించారు.వాస్తవానికి,దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మొదటి భారతీయుడు ఆయన అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్,మహేష్, వీరేష్ గౌడ్,భీమన్న,జీ.రఘు,టి.నరసింహులు భీమేష్,భాను తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 24 ఫిర్యాదులు



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి జూన్ 23:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో,డి.ఎస్పీ,సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా,ఎస్పీ.టి శ్రీనివాస రావు తెలిపారు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్,డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 24 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్ట పరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి,చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగు తుందన్నారు.గ్రీవెన్స్ డే,లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందు పరుస్తూ ఏ,మేరకు పరిష్కారం అయ్యాయో,ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే,ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని జిల్లా ఎస్పీ,తెలిపారు.ఈ రోజు వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 15 ఫిర్యాదులు ప్లాట్స్ ఆక్రమణకు సంబంధించి 02 గొడవలకు సంబంధించి 02,వేధింపులకు సంబందించి 02,ఇతర అంశాలకు సంబంధించి 03,ఫిర్యాదులు రావడం జరిగింది.

# ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతులకు సీడ్ కంపెనీలు మూల్యం చెల్లించాలి

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 23:** జోగులాంబ గద్వాల జిల్లా లోని ఫెయిల్ అయిన రైతుల అందరికీ అన్ని సీడు పత్తి విత్తనాల కంపినీలు రైతులకు చెల్లించాల్సిన మొత్తం డబ్బును ఈనెల 25వ తేదీ వరకు చెల్లించాలి.ఒకవేళ రైతు కమీషన్ ఆదేశాలను పాటించి పత్తి విత్తన కంపినీలు రైతులకు పూర్తి డబ్బు చెల్లించకపోతే అవసరమైతే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టుకు కూడా వెళతాం.బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ డిమాండ్,సీడు పత్తి కంపినీలు,ఆర్గనైజర్లు ఒక ముఠాగా ఏర్పడి సీడు పత్తి రైతులు వారు పండించిన పంటను పాస్ అయినప్పటికీ ఫెయిల్ చేస్తూ రైతులను మోసం చేసిన సీడ్ కంపినీలపై,ఆర్గనైజర్ల పై,చర్యలు తీసుకోవాలని రైతులకు డబ్బు ఇప్పించి న్యాయం చేయాలని ఈనెల 10 వ తేదీన హైద్రాబాద్ లో రైతు కమీషన్ కు పిర్యాదు చేస్తే,మా బిఆర్ఎస్ పార్టీ పిర్యాదుకు స్పందించి ఈనెల 13 వ తేదీన గద్వాల జిల్లా కేంద్రానికి క్షేత్ర స్థాయి పర్యటనకు వచ్చిన రైతు కమీషన్ చైర్మన్ కోదండరెడ్డి నేడు హైద్రాబాద్ లోని,బిఆర్ కె.భవన్ లో,రైతు కమీషన్ మరియు సీడు పత్తి కంపెనీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటు చేసి,బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ పోరాటం వలన గద్వాల జిల్లాలోని ఫెయిల్ ఐన రైతుల అందరికీ అన్ని సీడుపత్తి విత్తనాల కంపినీలు రైతులకు చెల్లించాల్సిన మొత్తం డబ్బును ఈనెల 25 వ తేదీ వరకు చెల్లించాలని రైతు కమీషన్ ఆదేశించడం,జిల్లా రైతుల విజయంగా విజయ్ కుమార్ అన్నారు రైతు కమీషన్ అధికారిక ప్రభుత్వ కార్యాలయంలో జరిగిన మీటింగ్ కు కాంగ్రెస్ నాయకులు వెళ్లి పాల్గొనడం పలు అనుమానాలకు తావు తీస్తుంది.ఒకవేళ రైతు కమీషన్ ఆదేశాలను పాటించి పత్తి విత్తన కంపెనీలు రైతులకు పూర్తి డబ్బు చెల్లించక పోతే అవసరమైతే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టుకు కూడా వెళతాం.ప్రభుత్వ మెడలు వంచి రైతు కంపినీ ల,పై చర్యలు తీసుకొని అవసరమైతే రైతు కమీషన్ ఆదేశాలను పాటించని కంపినీలను ఈ రాష్ట్రంలో నిషేదించాలని,బి ఆర్ఎస్ పార్టీ,రాష్ట్ర నాయకులు కురువ విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





# డాక్టర్.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నివాళులు

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 23:** డాక్టర్.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్బంగా,నేడు డి.కె.బంగ్లా లో,బిజెపి పట్టణ అధ్యక్షురాలు,రజక జయశ్రీ ఆధ్వర్యంలో, డాక్టర్.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు,ఇద్దరు ప్రధానులు ఉండరాదని,ఆర్టికల్ 370,వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు.గొప్ప జాతీయ వాద నాయకుడు,భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు,డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూతులో ఆ మహనీయుడి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి,ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో 11మొక్కలు నాటాలని అందులో భాగంగా నేడు డి.కె.బంగ్లాలో మొక్కలు నాటడం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహులు జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ , జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,పట్టణ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నర్సింహ, బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల కృష్ణ,మోహన్ రెడ్డి,రమేష్ ఉన్నారు.

# ఎస్‌బిఐ బ్యాంక్ జీవిత బీమా ఆర్థిక భరోసా డబ్బులను కుటుంబానికి అందజేత



**అక్షర వేదం/మంథని:జూన్ 23:** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన చొప్పరి ఓదెలు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. ఆ వ్యక్తి ఎస్ బీఐ బ్యాంకులో రెండు పాలసీలు,స్మార్ట్ స్కాలర్ యాభై వేలు,ప్లాటినం ప్లస్ యాభై వేలు పాలసీలు తీసుకోవడం ద్వారా తన ఫ్యామిలీకి పది లక్షల యాభై వేలు ఇన్సూరెన్స్ డబ్బులను సోమవారం రోజున బ్రాంచ్ మేనేజర్ మురళి,యూనిట్ మేనేజర్ రమేష్ చేతుల మీదుగా అతని భార్య కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైఫ్ అడ్వైజర్ లు కడియాల వేణు, మోతురి నాగరాజు,కొంతం రమేష్, కోడూరి వెంకటేష్,మెడగోని వెంకటేష్, మేకల రాంచందర్, గొబ్బూరి వంశీ,అశోక్, రాజమల్లయ్య, శ్రావణ్, రవి తదితరులు పాల్గొనడం జరిగింది..

# గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం



**అక్షర వేదం/మహా ముత్తారం,జూన్ 23:** మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోర్లగూడెంలోని హనుమాన్ నగర్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కరెంటు లేక చీకట్లో అలమటిస్తున్నారు. కరెంటు సమస్యను తీర్చాలని, వచ్చే రోజులు వర్షాకాలంలో త్రాగునీటి సమస్యల వల్ల వచ్చే అనారోగ్య రాకుండా త్రాగునీటి సమస్యను తీర్చాలని, అదేవిధంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా సహకరించాలని కలెక్టర్ ను కోరారు. హనుమాన్ నగర్ లో రోడ్లు లేక ప్రజలు రాత్రి నిత్యవసరాలకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేసి సహకరించాలని కోరారు. బోర్లగూడెం గ్రామ పంచాయతీకి సంబంధించి ఇంకా పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టెం రమేష్ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

- అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే
- అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం





**అక్షర వేదం/ధరూర్/గద్వాల జూన్ 23:** గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల కేంద్రములో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు,అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఎమ్మెల్యే జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఎమ్మెల్యే కు,నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం,ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలుగా వెళ్లేవారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగింది.ఈ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వలా తో,వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి,ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల చేయడం జరిగినది తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీల లో,భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగింది.మహిళా ఫ్రీ, బస్సు 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల,200 యూనిట్ల ఉచిత కరెంటు,రైతులకు రైతు రుణమాఫీ,రైతు బంధు,రేషన్ కార్డులు,సన్న బియ్యం, అందించడం జరుగుతుంది.ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇల్లు లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి,ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5,లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లు తోనే సాధ్యమవుతుందని తెలిపారు.గద్వాల నియోజకవర్గ లో,మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది . ఇందులో ధరూర్ మండలానికి 830 ఇండ్ల ను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణంలో చేసుకోవాలి.ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుంది.సొంతింటి కల నెరవేర్చు కోడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుంది.ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు.భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు.అదే విధంగా ధరూర్ మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో నన్ను రెండోసారి గెలిపించి అవకాశం కల్పించిన ప్రజల కోసం నేను ప్రభుత్వ భాగస్వామ్యం కావడం జరిగింది.గద్వాల నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి తో,కలిసి ప్రభుత్వంలో భాగ స్వాములు కావాలని జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి,రమేష్ నాయుడు, మాజీ ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట్రామి రెడ్డి,వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్,రఘు వర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్,డి.వై రామన్న, విజయ రెడ్డి,వీరన్న గౌడ్ విజయభాస్కర్ రెడ్డి,శ్రీరాములు, రంగస్వామి,భీమ్ రెడ్డి,ఉరుకుంద వెంకన్న గౌడ్ నరేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## వాహనదారుల భద్రత మా కర్తవ్యం

- మద్యం సేవించి వాహనాలు నడపకండి హెల్మెట్ ధరించండి
- ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ వై రవీందర్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లిబీజూన్23:** రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా గమ్యం చేరే విధంగా సహాయశక్తుల కృషి చేస్తున్నామని వారి భద్రతే మా బాధ్యత అని ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ అన్నారు. సోమవారం రాత్రి మేడిపల్లి చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడపవద్దని, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల వారు ప్రమాదాలకు గురి కావడంతో పాటు ఇతరులకు సైతం నష్టం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు ప్రాణాలు పోతే వారి కుటుంబాలు పెద్ద దిక్కున కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతోపాటు వాహనదారులు చైతన్యం తీసుకొచ్చేందుకు తమ ట్రాఫిక్ పోలీసులు కృషి చేస్తున్నారని వాహనదారులు సైతం తమకు సహకరించాలని ఆయన కోరారు.

## నాశముక్త భారత్ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాలలో మొక్కల నాటే కార్యక్రమం



**అక్షర వేదం/కాటారం, జూన్ 23:** నాశముక్త భారత్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా కాటారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఈరోజు ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించబడింది. (సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం) ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి పాల్గొన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా మా శాఖ పని చేస్తోంది అని తెలియచేసారు.తరువాత విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, నాశముక్త భారత్ లక్ష్యాలపై విలువైన సందేశాన్ని అందించారు. మత్తుకు వ్యతిరేకంగా సమాజంలో మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకి కట్టుబడి ఉండాలని, విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిడిపిఓ రాధిక , కేజీబీవీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీని ఆదర్శంగా తీసుకోవాలి

- బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు బుర్రకటిష్ గౌడ్

**అక్షర వేదం/చిట్యాల, జూన్ 23:** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి 72వ వర్ధంతిని జరుపుకోవడం జరిగింది అనంతరం బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఒక హిందూ భావాజాలం కలిగిన వ్యక్తి అఖండ భారత వా నిని నిర్మించాలని దృఢ సంకల్పంతో అహర్నిశలు దేశం కోసం పరితపించిన మహానీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని దానిలో భాగంగానే ఒకే దేశం ఒకే ప్రధాని అనే నినాదంతో ఆనాడు భారతీయ జన సంఘ్ ను స్థాపించి అది అనంతరం జనతా పార్టీగా ఉద్భవించి ఇప్పుడు భారతీయ జనతా పార్టీగా మారి దేశం కోసం ధర్మం కోసం పనిచేసే ఏకైక పార్టీ ప్రపంచంలో ఏదైనా ఉన్నది అంటే అది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య సీనియర్ నాయకుడు సుద్దాల వెంకట రాజ వీరు గుండ సురేష్ గోపగాని స్వామి వెంకటేశ్వర్లు మార్త అశోక్ రాయిని శ్రీనివాస్ సారంగపాణి పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ఆపాలి

- ఎస్.వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్23:** ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, శాంతి నీ నెలకొల్పాలని సోమవారం సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ గా వెళ్లి మెయిన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య హాజరై మాట్లాడుతూ.. ఇరాన్ దేశంలో రసాయనిక ఆయుధాలు తయారు చేస్తున్నారని అదేవిధంగా అణ్వాయుధాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు మోపి ఇజ్రాయెల్ ఇరాన్ పై ఎలాంటి హెచ్చరిక లేకుండా బాంబులతో దాడులు చేశారని అన్నారు. అమెరికా దేశం ఇరాన్ లో అణ్వాయుధాలు ఉన్నాయో లేవో తెలుసుకోవడానికి సర్వే చేయిస్తే అలాంటిది ఏం లేదని సర్వే రిపోర్ట్ ఇచ్చారని ఆయన అన్నారు. అయినప్పటికీ అమెరికా ఇరాన్ పై ఇజ్రాయెల్ తో కలిసి యుద్ధం చేయడం సిగ్గుచేటని అన్నారు. కానీ మొదట అణ్వాయుధాలు తయారు చేసిన దేశం అమెరికా దేశం అని అంతే కాకుండా హిరోషిమా, నాగసాకి మీద దాడి చేసింది అమెరికా దేశం అని అన్నారు. మరో అడుగు ముందుకేసి ఇరాన్ అధ్యక్షులు యుద్ధం ఆపి చర్చలకు రాకపోతే ఇరాన్ అధ్యక్షులును చంపేస్తాం అని అమెరికా అధ్యక్షులు ట్రంప్ నిస్సిగ్గగా మాట్లాడం సిగ్గుచేటని అన్నారు.యుద్ధం మొదలు పెట్టింది ఇజ్రాయెల్ దేశం అయితే ఆ దేశాన్ని మరింత ప్రోచ్చహించెల ఉందని అన్నారు. అంతే కాకుండా ఈ మధ్య భారత్ పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్న సందర్భంలో కూడా నేనే యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం అందుకు దాన్ని మోడీ వ్యతిరేకించక పోవడం పైగా అమెరికా దేశం నుండి వస్తువుల దిగుమతి పై ఎలాంటి సుంకాలు విదించవద్దని అమెరికా దేశ అధ్యక్షులు హెచ్చరించిన మోడీ మౌనంగా ఎందుకు ఉండాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా మోడీ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అవుతారా లేక ప్రపంచ శాంతికి అనుకూలంగా ఉంటారా తేల్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ .ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, ఎం.రామా చారి, జిల్లా కమిటీ సభ్యులు గణేష్, కొమురయ్య,జ్యోతి, బిక్షపతి, రవీందర్, శైలజ, నాయకులు నర్సయ్య, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, నాగమణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మున్సిపల్ ఎదుట బాధితులు ఆందోళన



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, బోడుప్పల్,జూన్ 23:** ఎన్నో సంవత్సరాలుగా తాము నివాసము ంటున్న ఇళ్ల స్థలాలను కబ్జా చేసేందు కు ప్రయత్నిస్తున్న కొంతమంది వ్యక్తులు తమకు అక్రమంగా నోటీసులు పంపి వేధిస్తున్నారని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల గ్రామానికి చెందిన పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ను కలిసిన బాధితులు మాట్లాడుతూ.. చెంగిచెర్ల గ్రామం పరిధిలోని 34,35,36 సర్వే నంబర్ల పరిధిలోని దాదాపు 37 ఎకరల భూమిని దాదాపు 40, 50 సంవత్సరాల క్రితం లేఅవుట్ చేసి ప్లాట్లుగా మార్చారని తెలిపారు. ఈ ప్రాంతంలో దాదాపు 400 మంది నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నామని, తమకు అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ప్రభుత్వమే రోడ్లు వేసిందని మురుగు కాలువల సైతం నిర్మించింది అని విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారని అందరికీ ఇంటి నంబర్లు కేటాయించి పన్నులు సైతం వసూలు చేస్తున్నారని తెలిపారు. కానీ కొద్ది రోజుల క్రితం తమ ప్లాట్ల వద్దకు వచ్చిన పలువురు వ్యక్తులు ఇట్టి భూమి తమకు చెందినదని మా ముత్తాతలు ఇక్కడ వ్యవసాయం చేశారని ఈ భూమి తమదే మీరంత ఇళ్లను ఖాళీ చేయాలని వేధిస్తున్నారని తెలిపారు. కోర్టు ద్వారా నోటీసులు సైతం పంపారని వారు తెలిపారు. దాదాపు 50 సంవత్సరాలుగా తాము ఇక్కడే నివసిస్తున్నామని తమ వద్ద అన్ని రకాల పత్రాల ఉన్నాయని అధికారులు వీటిని పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, సోమయ్య వినోద్ కుమార్, బాలయ్య, జగదీష్, వెంకటేష్, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మాల సంఘం అధ్యక్షుడిగా మాస శేఖర్ ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్ఎల్ఏ లక్ష్మారెడ్డి, బన్నాల



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్,జూన్23:** చిల్కానగర్ మాల సంగం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షుడు మాస శేఖర్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా మాస శేఖర్ మాట్లాడుతు ప్రస్తుతం ఉన్న భవనానికి నల్ల కలెక్షన్, బాత్రూం సౌకార్యం లేవని, ప్రస్తుతం ఉన్నా భవనం మీద రెండుఫ్లోర్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి కి,కార్పొరేటర్ బన్నలాకి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.ఈ విషయామై ఎమ్మెల్యే లక్ష్మ రెడ్డి వెంటనే స్పందించి మీకు కావాల్సిన సౌకార్యాలన్నీ సమకురుస్థానాని హామీ ఇచ్చారూ. లక్ష్మారెడ్డి రెడ్డి శేఖర్ గుర్చి మట్లాడుతు జిమ్ ట్రైనర్ గా ,అలాగే ఈప్పుడు ఉన్న యువతరానికి ఆదర్శంగా నిలబడ్డాడని ,సంగానికి కానీ కార్యకర్తలకీ కానీ ఎలాంటి అవసరం ఉన్నా శేఖర్ కి చెప్తే నేను వాటికి తిరుస్తానని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్ని కయిన శేఖర్ కి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కోంర్డ రాములు ,కొంగర రామచంద్రం, పోశెట్టి కృష్ణ ,పడిగాం రామ్ నరసయ్య ,సుందర్,దేవుళ్ళ పురుషోత్తం,అనుముల వీర,మంచినీళ్ళ శ్రీనివాస్ ,ప్రశాంత్ , మహేందర్,నీరుడు అంజన్ కుమార్,కోంర్డ లింగస్వామి (జానీ), కోంర్డ కనకరాజు, మన్నెపు శ్రీనివాస్ రావు ,రావుల శ్రీనివాస్ ,మాస దామోదర్ మామిడి పోచయ్య తధితరులు పాల్గొన్నారు.



# మంథని పట్టణాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దడమంటే ఏంటో చెప్పాలే..?

● మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**అక్షర వేదం/మంథని:జూన్23:** మంథని ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దుతామంటే ఏంటో మంత్రి జవాబు చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు.సోమవారం మంథని పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జేబీఎస్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మంథనిలో ఐటీ కంపెనీ ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్బంగా మంథని ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతాన్నివిజ్ఞాన కేంద్రంగా ముందుకు తీసుకెళ్లడమే నా ఆలోచన అన్నాడని పిచ్చికుక్కల్లా మొరిగే వాళ్ల కోసం కాదంటూ మాట్లాడరని ఆయన తెలిపారు. మంథని ఎమ్మెల్యే మొదటిసారి ఎమ్మెల్యేగా అయినట్లు ఇప్పటి వరకు ఎమ్మెల్యే పదవంటే తెలియనట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంథనిలో దాదాపు ఎనబై వేల మంది చైతన్యవంతులయ్యారని అందులో డెబ్బై



రెండు వేల మంది తనకు ఓట్లు వేయగా బీజేపీ,బీఎస్పీలకు మిగతావాళ్లు ఓట్లు వేశారనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రభుత్వాన్ని,పాలకులను ప్రశ్నించే వారిని వీధుకుక్కలంటూ మాట్లాడటం ఎమ్మెల్యే అవివేకానికి నిదర్శనమన్నారు.ఉన్నత విద్యావంతుడిగా మాజీ స్పీకర్ కొడుకై ఉండి ప్రతిపక్ష నాయకుడి ఇంట్లో గంజాయి పెట్టించి ఆ కుటుం బాన్ని నాశనం చేయాలని చూసిన వారిని ఏమంటారని ఆయన ప్రశ్నించారు.ఇరవై ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఆ కుటుంబానికి సేవ చేసి అన్నం పెట్టిన కిషన్‌రెడ్డి ఇంట్లోనే గంజాయి పెట్టించాలనే ఆలోచన చేశారన్నారు.మంథని ఎమ్మెల్యే తన ఉపన్యాసాల్లో మంథనికి స్కూళ్లను, కళాశాలలను తీసుకొచ్చా నని గొప్పలు చెప్పుకుంటున్నారని మంథనికి తీసుకువచ్చిన జేఎన్‌టీయూ,ఐఐటీలతో మంథని విద్యార్థులకు ఏం ప్రయోజనం చేకూరుతుందని ఆలోచన చేయాలన్నారు. జేఎన్‌టీయూ,ఐఐటీల్లో కౌన్సిలింగ్ జరిగితే ఎక్కడెక్కడో విద్యార్థులు వచ్చి చదువుకుంటారే తప్ప మంథని విద్యార్థులకు ప్రత్యేక కోటా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మీకు మీ కుటుంబానికి ఓట్లు వేసిన మంథని బిడ్డలు వంద శాతం చదువుకునేది ఇలాంటి ప్రాథమిక పాఠశాలల్లోనే అని ఆయన అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు,మన బడి కార్యక్రమం ద్వారా జేబీఎస్ స్కూల్‌కు బిల్డింగ్ మంజూరీ చేయించి నిర్మాణం పూర్తి చేయించామని అయితే ఈ బిల్డింగ్‌కు రంగులు వేసి బాత్‌రూం,ప్రహరీ గోడను నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడంలో మంథని ఎమ్మెల్యే విఫలం అయ్యారని అన్నారు. మంథని నడిబొడ్డున ఉన్న జేబీఎస్‌ను వినియోగంలోకి తీసుకురాలేని వాళ్లు ఈ ప్రాంతాన్ని విజ్ఞాన కేంద్రాలుగా ఎలా తీర్చిదిద్దుతారని ఆయన ప్రశ్నించారు. మంత్రిగా అయి పదహేడు నెలల కాలంలో రెండు అకాడమిక్ సంవత్సరాలు వచ్చాయని ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. గతంలో తాము తీసుకువచ్చిన అభివృద్ధి పనులనే పూర్తి చేయనోళ్లు ఇంకా ఏం అభివృద్ధి చేస్తరో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఇసుక,మట్టి దోపిడిపై ఉన్న శ్రద్దను ఈ ప్రాంత పేద బిడ్డల చదువులపై చూపించాలని డబ్బు సంచులతో వచ్చి మళ్లీ మంచోడు చదువుకున్నోడనే ముసుగులో ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు..

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు



● ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు

● ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం

**వాషింగ్టన్,జూన్ 23:** ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు.రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ంకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఇక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు.జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలును అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు. అలాంటి వేళ.. ఈ పరిస్థితిని ముగింపు ఎక్కడని ఇర్వానీ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

# ఆటిజంపై జన్యువుల ప్రభావం

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది మెదడు అభివృద్ధిలో తేడాల వల్ల కలిగే ఒక రుగ్మత. దీనిని సాధారణంగా మందబుద్ధి అని అంటారు. ఈ రుగ్మత ఉన్న వ్యక్తులు తోటివారితో కలసిమెలసి ఉండకుండా ఒంటరిగా ఉంటుంటారు. తల్లి కడుపులో బిడ్డ ఉన్నప్పటి దశలోనే ఈ ఆటిజం లక్షణాలు సంక్రమిస్తుంటాయి. శిశువు మెదడులో నాడీ కణాల ఉత్పత్తి, వీటి మధ్య సమాచార ప్రసారంలో లోపాలు ఆటిజంకు కారణమవుతున్నాయి. ఆటిజం బారిన పడినవారు సామాజిక సంబంధాలు, ప్రవర్తన, కమ్యూనికేషన్‌లో సమస్యలను ఎదుర్కొంటుంటారు. సామాజిక సూచనలను అర్థం చేసుకోలేరు. ఒకే పనిని పదేపదే చేయడం, కొన్ని వస్తువుల పైనే ఎక్కువ ఆసక్తి చూపడం, కదలికల్లో ఇబ్బంది ఇవన్నీ ఆటిజం లక్షణాలు.శబ్దాలు, వెలుతురు, తాకిడికి భరించలేని సున్నితత్వం. మాట్లాడడం, నడవడం లేదా ఇతర ముఖ్యమైన నైపుణ్యాలు నేర్చుకోవడంలో ఆలస్యం చేస్తుంటారు. ఇటీవల పరిశోధనలో జన్యుపరమైన అంశాలు, పర్యావరణ అంశాలు సంయుక్తంగా ఆటిజంపై ప్రభావం చూపిస్తుంటాయని వెల్లడైంది. ఈ లక్షణాలకు మూలకారణమైన జన్యువులు ఏమిటో తెలుసుకోడానికి పరిశోధనలు చేపట్టగా వాయు కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, తల్లి ఆరోగ్యం ఇవన్నీ జన్యువులతో అనుసంధానమవుతాయని తేలింది. ఆటిస్టిక్ లక్షణాలున్న వారికి, ఆ లక్షణాలు లేనివారికి మెదడు అభివృద్ధిలో తేడాలు కనిపిస్తున్నట్టు పరిశోధకులు తెలుసుకున్నారు.కొన్ని అధ్యయనాలు ఆటిజం బాధితుల్లో మెదడు విపరీతంగా పెరగడం, కార్టికల్ వ్యత్యాసాలను కనుగొన్నాయి. కార్టికల్ వ్యత్యాసాలు అంటే పట్టకట్టు వ్యత్యాసాలు లేదా వల్కల వ్యత్యాసాలు అని చెప్పవచ్చు. ఇది మెదడు బయటిపొర (కార్టెక్స్)లోని నిర్మాణంలో లేదా మందంలో ఉండే తేడాలను సూచిస్తుంది. ఈ వ్యత్యాసాలు, ప్రవర్తన, అభిజ్ఞ సామర్థ్యాలలో తేడాలకు దారితీస్తుంది. కొత్త జన్యువులు, జన్యువుల్లో భేదాలు, అరుదైన ఉత్పరివర్తనాలు, సాధారణ మార్పులు ఆటిజం లక్షణాలతో అనుసంధానమవుతాయని పరిశోధకులు గుర్తించారు. అలాగే నిర్దిష్టమైన ప్రొటీన్లు ఆటిజంతో కలిసి మెదడులోని ఇతర మాలిక్యూల్స్‌తో అనుసంధానమవుతాయని తెలుసుకున్నారు. ఉదాహరణకు జన్యుమార్పు వల్ల సంక్రమించే మైయోటోనిక్ డిస్ట్రోఫీ (డిఎం1)కూడా మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపించి ఆటిజం వంటి లక్షణాలకు దారితీస్తుంది.మయోటోనిక్ డిస్ట్రోఫీ అంటే వారసత్వంగా వచ్చే రుగ్మత. ఇది కండరాల క్షీణత, బలహీనతకు కారణమవుతుంది. దీనినే కండరాల క్షీణత వ్యాధి అని అంటారు. ఆటిజంపై వాయు కాలుష్యం వంటి పర్యావరణ ప్రభావాలపై, గర్భస్రావ సమయంలో తల్లి ఆరోగ్యం ప్రభావంపై కూడా పరిశోధనలు జరిగాయి. దీనివల్ల ఆటిజం రిస్కు ఎక్కువవుతుందని తేలింది. గర్భిణిపై అత్యధిక స్థాయిల వాయు కాలుష్యం ప్రభావం చూపిస్తుందని తేలింది. ముఖ్యంగా మూడో నెల గర్భిణిపై వాయుకాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటే పుట్టిన బిడ్డకు ఆ తరువాత ఆటిజం లక్షణాలు బయటపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల్లో మెదడు అభివృద్ధిలో కార్టికల్ దళసరి, విపరీతంగా పెరగడం, మెదడు నెట్‌వర్క్‌లో తేడాలు కనిపించాయి. ఆటిజం లేని వారితో పోలిస్తే ఆటిజం ఉన్న బాలికల్లో మూడేళ్ల వయసులో మెదడులోని కార్టెక్స్ చాలా దళసరిగా ఉండడం కనిపించింది.ఆటిజం ఉన్న మహిళల్లో వారి బాల్యంలోనే కార్టికల్ సన్నబడడం వేగంగా ఉంటోందని పరిశోధకులు గుర్తించారు. శస్త్ర చికిత్సల అవసరం లేకుండా మెదడును చైతన్యపర్చడం, ప్రెజర్ చాంబర్ థెరపీ అంటే హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ (శుద్ధియైన ఆక్సిజన్‌ను ఒత్తిడిగదిలో పీలుస్తుండడంతో రక్తంలో ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించడం) వంటి నూతన చికిత్సలను, ఆవిష్కరణ పద్ధతులను పరిశోధకులు ఇప్పుడు ముందుకు తెస్తున్నారు. బిడ్డ దశలోనే ఆటిజం లక్షణాలను కనుగొనడానికి ఎం చాట్ ఆర్/ఎఫ్ వంటి సమర్థవంతమైన స్క్రీనింగ్ పరికరాలను అధ్యయనంలో ప్రవేశపెట్టారు. ఆటిజం పెరగడానికి జన్యువులు, పర్యావరణ అంశాల మధ్య సమస్యలతో కూడిన పరస్పర చర్యలు ముడిపడి ఉన్నాయని పరిశోధన వెల్లడించింది. ఆటిజం పూర్తిగా నయమయ్యేది కాకపోయినా, తగిన సమయంలో చికిత్స అందిస్తే ఆటిజం పిల్లలు మామూలుగా ఎదిగే అవకాశం కలుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 42 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం సంక్రమిస్తోందని సర్వేలు చెబుతుండగా మన దేశంలో ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరు దీని బారినపడుతున్నారని ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ పత్రికలో అధ్యయనం వెలువడింది. ఆటిజం ఎందుకు వస్తుందో ఏయే అంశాలు దోహదం చేస్తున్నాయో ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలు సాగుతున్నాయి. పుట్టిన తర్వాత రెండేళ్ల వయసులో పాత నాడీ కణాలకు బదులుగా కొత్త కణాలు వచ్చి చేరేటప్పుడు క్రమపద్ధతి లేకపోవడం కూడా కారణం కావచ్చునని భావిస్తున్నారు. అయితే ఆటిజంలో జన్యు, పర్యావరణ అంశాల ప్రభావమే ఎక్కువ అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. 700 కంటే ఎక్కువ జన్యువులు ఆటిజంతో సంబంధం కలిగి ఉన్నాయి. క్రోమోజోమల్ మైక్రోఅరే, తర్వాతి తరం సీక్వెన్సింగ్ వంటి జన్యు పరీక్షలను ఉపయోగించి జన్యుపరమైన కారణాలను నిర్ధారించవచ్చు.ఇది ప్రారంభ చికిత్సలోనే వ్యాధి భవిష్యత్‌ను అంచనా వేయడంలో సాయపడుతుంది. ఆటిజం జన్యుపరమైన కారణాలను నిర్ధారించడానికి ప్రస్తుతం ఎన్నో పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. అబ్బాయిలకి ఫ్రెగైల్ అండ్ టెస్టింగ్ సిఫార్సు చేస్తుంటారు. కొంతమంది అమ్మాయిల్లో ఎంఇసిపి2 జన్యువుల్లో మార్పులను ఆ జన్యు పరీక్ష గుర్తించ గలుగుతుంది. ఆటిజంకు కారణమయ్యే జన్యువులను తొలగించడం, నకిలీలను గుర్తించడం వంటి చర్యలను క్రొమోజోమల్ మైక్రోఅరే పరీక్షలు చేపడతాయి. పసిపిల్లల్లో ఆటిజంను ముందుగా గుర్తించడానికి ఎంచాట్, త్రివేంద్రం ఆటిజం బిహేవియరల్ చెక్‌లిస్ట్ (టిఎబిసి), సోషల్ కమ్యూనికేషన్ క్వశ్చనేర్ వంటి స్క్రీనింగ్ సాధనాలను వాడవచ్చు. డిఎస్ఎం 5 వంటి మార్గదర్శకాలు, ఆటిజం దయాగ్నోస్టిక్ అబ్జర్వేషన్ షెడ్యూల్, ఇండియన్ స్కేల్ ఫర్ ది అసెస్‌మెంట్ ఆఫ్ ఆటిజం వంటి సాధనాలు ఆటిజం సమస్యను గుర్తించడానికి ఉపయోగపడతాయి.

**– డా. బి. రామకృష్ణ 99599 32323**

